తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP



## సిఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బాలకృష్ణ

మొన్నటి దాకా ఏపీలో ఎన్నికలు ఉన్న నేపథ్యంలో అక్కడి ప్రచారంలో బిజీగా ఉన్న బాలకృష్ణ ఎలక్షన్స్ అయ్యాక బాలయ్య బాబు హైదరాబాద్ వచ్చి ఇప్పుడు మళ్ళీ సినిమాలు, బసవతారకం హాస్పిటల్ పనులలో నిమగ్నమయ్యారు. తాజాగా కాజల్ నటించిన బీ సత్యభామ ‘ సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కి కూడా వచ్చారు బాలయ్య.ఇక డైరెక్టర్ బాబీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తన సినిమా షూట్ కూడా మొదలుపెట్టినట్టు సమాచారం తెలుస్తుంది. ఇకపోతే నేడు ఆదివారం బాలకృష్ణ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తన బసవతారకం హాస్పిటల్ కి చెందిన పలువురితో కలిసి బాలకృష్ణ రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి, బాలయ్య బాబు కలిసి ఉన్న ఫోటోలు, వీడియోలు వైరల్ గా మారుతున్నాయి. ఈ సంద్రాభంగా సీఎం రేవంత్ తో ఆయన నివాసంలో బాలయ్య బాబు కొద్దిసేపు మాట్లాడి వెళ్లారు.



## మేడిగడ్డ బ్యారేజీ వద్ద పంపింగ్ పనులు మళ్లీ ప్రారంభమయ్యే అవకాశం?!




ఎంఎడిగడ్డ బ్యారేజీ మధ్యంతర పనులు ఊపందుకున్నప్పటికీ , ఈ పనులు పూర్తయ్యేలోపు గోదావరి బావి నుండి నీటిని ఎత్తిపోసేందుకు పంపింగ్ కార్యకలాపాలు తిరిగి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లో అంతర్భాగమైన మేడిగడ బ్యారేజీ ప్రస్తుత పరిస్థితిలో రోజుకు రెండు టిఎంసిల సామ- ర్థ్యంతో నీటిని ఎత్తిపోయడానికి అనుమతించకపోవచ్చు. అయితే మేడిగడ్డ నుంచి పంపింగ్ ఆపరేషన్‌ను పాక్షికంగానైనా పునరుద్ధరించడం జూన్ చివరి నాటికి సాధ్యమవుతుందని అధికారులు తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో సాధారణ రుతుపవనాలు పడితే మేడిగడ్డ నుంచి నీటిని ఎత్తిపోయాల్సిన అవసరం ఉండదు. లేకుంటే ఇప్పటికే రబీ పంటకు నీరు అందని రైతులకు నీరు అందక తప్పదు. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో విస్తరించి ఉన్న కమాండ్ ఏరియాలో కొంత భాగానికి నీరు ఇవ్వడానికి ప్రభుత్వం ఆసక్తిగా ఉందని అధికారులు తెలిపారు. నదికి అడ్డంగా తాత్కాలిక అడ్డంకిని కాఫర్‌డ్యామ్ రూపంలో పంప్ హౌస్‌కు దగ్గరగా బ్యారేజీ యొక్క ప్రభావిత స్తంభాల పైన నీటిని ఎత్తిపోయడం ప్రారంభించవచ్చు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో ఉన్న చిన్నచిన్న సమస్యలను కూడా ఏకకాలంలో పరిష్కరించారు. బ్యారేజీకి ఇప్పటికే ఇన్‌ఫ్లోలు రావడం ప్రారంభించింది, కాఫర్‌డ్యామ్ ప్రభావిత నిర్మాణాల పరిసరాల్లోని పని ప్రదేశంలో ఎక్కువ భాగాన్ని కవర్ చేయడంతో వాటిని మళ్లించారు. గేట్ల ఎత్తివేతలో నెలకొన్న సమస్యలను పరిష్కరించారు. రెండు గేట్లను కత్తిరించేందుకు రంగం సిద్ధం చేశారు. మరో రెండు గేట్ల భవితవ్యాన్ని తదుపరి పరిశీలన అనంతరం నిర్ణయిస్తామని అధికారులు తెలిపారు. అన్ని గేట్ల రబ్బరు ముద్రలు తొలగించబడ్డాయి మరియు ఎత్తివేసే ప్రక్రియ పురోగతిలో ఉంది, %చీణూూ% బృందం తన మధ్యంతర నివేదికలో సిఫార్సు చేసిన విధంగా వరద ప్రవాహం యొక్క అడ్డంకులను కూడా బ్యారేజీ వద్ద తొలగిస్తున్నట్లు వారు తెలిపారు. వారాంతంలోగా ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి , నీటిపారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బ్యారేజీని సందర్శిస్తారని వారు తెలిపారు. ప్రాజెక్ట్ 1,800 కి.మీ కంటే ఎక్కువ కాలువ నెట్‌వర్క్‌ను ఉ పయోగించుకుంటుంది. కొన్ని చోట్ల కెనాల్ నెట్‌వర్క్ మరమ్మతులు కూడా చేయాల్సి వచ్చింది. వీరిని నీటిపారుదల శాఖ కూడా పరిశీలిస్తోంది. సంబంధిత అన్ని ఏజెన్సీలను కలుపుకొని యుద్ధప్రాతిపదికన పనులు చేపడుతున్నట్లు ప్రాజెక్టు ఇంచార్జి చీఫ్ ఇంజనీర్ సుధాకర్ రెడ్డి తెలిపారు.

## భునీలా రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మంత్రి దామోదర

అందోల్, మే26 (ప్రజాజ్యోతి):

అందోల్ లో జరుగుతున్న భునీలా రంగనాథ స్వామి భ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రి దామోదరకు ఆలయ కమిటీ తరుపున వేద బ్రాహ్మణులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో అట్టహాసంగా జరిగిన పూజాకార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. 30ఏల్ల తర్వాత ఆలయానికి చేరుకున్న ఉత్సవ విగ్రహాలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి మంత్రి స్వామికి ఫల పుష్పాదులు సమర్పించారు. అనంతరం వారు ఉత్సవ విగ్రహాల గురించి, 31 జరిగే రథోత్సవం గురించి స్పందిస్తూ రంగనాథ స్వామి భ్రహ్మోత్సవాలు భ్రహ్మాండంగా జరుగుతున్నాయి. గత 3దశాబ్దాల క్రితం నిలిచిపోయిన ఉత్సవ మూర్తుల ఊరేగింపు జరిపించాలనే సంకల్పంతో ఆ స్వామి ఆశీస్సులతో ఆలయానికి విగ్రహాలు తిరిగి తెప్పించడం జరిగిందని అన్నారు. గతంలో రథోత్సవం ఎలా అయితే జరిగేదే అదే పద్దతిలో రథోత్సవం జరిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. భ్రహ్మోత్సవాల సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లు పరిశీలించి ఆలయ కమిటీ నిర్వాహకులను మంత్రి అభినందించారు.



## భారీగా తగ్గిన బంగారం ధర

బంగారం ప్రియులకు అదిరిపోయే గుడ్ న్యూస్ అందింది..బంగారం ధరలు.. భారీగా తగ్గాయి. నిన్న తగ్గిన బంగారం ధరలు%ౌ%ఆదివారం కూడా కాస్త తగ్గాయి. బంగారం గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. బంగారం%ౌ%ప్రపంచంలోనే అత్యంత విలువైన వస్తువు. ఇక మన దేశంలో అయితే.. దీనికి ఉన్న డిమాండ్ మరీ ఎక్కువే. ఏ చిన్న పండగ జరిగినా%ౌ% బంగారం, వెండి కొనుగోలు చేయడానికి మహిళలు చాలా ఆసక్తి చూపుతారు. ఇది ఇలా ఉండగా తాజాగా బంగారం ధరలు భారీగా తగ్గాయి. హైదరాబాద్ నగరంలో బంగారం ధరల వివరాల్లోకి వెళితే%ౌ% హైదరాబాద్ మార్కెట్ లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ. 10 తగ్గి, రూ. 72, 430 గా నమోదు కాగా.. అదే సమయం లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 10 తగ్గి, రూ. 66, 390 గా పలుకుతుంది. ఇక వెండి ధరలు తగ్గుదల నమోదు అయ్యాయి. దీంతో కేజీ వెండి ధర రూ. 100 తగ్గి రూ. 91, 400 గా నమోదు అయింది.



## భారీ మెజార్టీతో బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి గెలుపు కాయం

కౌడిపల్లి ప్రజా జ్యోతి మే 26 పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని వెల్మ కన్నా గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు రవి సాగర్ అన్నారు ఆదివారం ఆయన మాట్లాడుతూ మెదక్ ఎంపీ బిఆర్ఎస్



అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు కలెక్టర్ వెంకట్రాంరెడ్డి మెదక్ జిల్లా ప్రజలకు సుపరిచితులని ఆయన విజయం నల్లేరు మీద నడికే అన్నారు మెదక్ గడ్డ బిఆర్ఎస్ అడ్డ అన్నారు గడచిన అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ సాధించిన ఎమ్మెల్యే సీట్లు ఇందుకు నిదర్శనమని అన్నారు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలు రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంట్, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీరు, వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు పెన్షన్లు ఇలాంటి మరిన్ని సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి మన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని ప్రజలు బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి వెంకటరామిరెడ్డిని ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించుకోవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## వెంకట్రాంరెడ్డి లక్ష ఎనుబై వేల మెజారిటీతో గెలుపు కాయం

**కౌడిపల్లి ప్రజా జ్యోతి మే26.** మెదక్ పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి లక్ష ఏభై వేయులు మెజార్టీతో గెలుపు



ఖాయమని కొట్టాల గ్రామ బిఆర్ఎస్ ఉప అధ్యక్షుడు ఎల్లం అన్నారు ఆదివారం15 విహ్ వార్షికోత్సవ సందర్భంగా కొమురవెల్లి మల్లికార్జున స్వామినికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మాట్లాడుతూ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి లక్ష ఎనభై వేలు మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు వెంకట్ రామ్ రెడ్డి 100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు అదేవిధంగా సంవత్సరంలోపు ప్రతి నియోజకవర్గంలోని ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసి ఒక్క రూపాయికి కిరాయితో పెండ్లిలో ఇతరత కార్యక్రమాలు ఫంక్షన్ హాల్ ఇవ్వడం జరుగుతుందన్నారు రైతు బీమా, రైతుబంధు, కేసీఆర్ కిట్టు, ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు చేసి ప్రజల హృదయాల్లో కేసీఆర్ ఉన్నారని అన్నారు.

## వనదుర్గ క్షేత్రం..జనమయం

**పాపన్నపేట,మే 26,(ప్రజాజ్యోతి):**
ఎటుచూసినా వనమంతా జనమే ఉన్నారు.ప్రసిద్ద పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ క్షేత్రం ఆదివారం భక్తులతో



కిటకిటలాడింది.సుదూర ప్రాంతాల నుండి తరలివచ్చి,మంజీరా పాయ ల్లో స్నానమాచరించి దుర్గాభవాని మాతను దర్శించుకున్నారు. ఒడిబియ్యం, తలనీలాలు,పలు మొక్కులు చెల్లించారు.చల్లంగా చూడమ్మా..దుర్గమ్మ తల్లి అని వేడుకున్నారు.సాయంత్రం 5 గంటల వరకు దర్శనానికి క్యూలైన్ లో రద్దీ కొనసాగింది.రుచికరమైన మాంసాహార వంటలు చేసుకొని,విందు చేసుకున్నారు.సాయంత్రం ఇళ్లకు తిరుగు పయనమయ్యారు.భక్తుల సౌకర్యాల కల్పనకై ఆలయ చైర్మన్ ఎస్,బాలాగౌడ్,సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు.

## సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

-శ్రీ శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి సౌజన్యంతో జోగిపేటలో నిర్వహణ

అందోల్, మే26 (ప్రజాజ్యోతి):
శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి సౌజన్యంతో సత్యసాయి సేవాసమితి జోగిపేట ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని శ్రీ సత్యసాయి మందిరంలో నిర్వహించారు.



ఈ ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన రాగా చికిత్స నిమిత్తం వచ్చిన75 మందికి పరీక్షలు నిర్వహించగా అందులో 39మందికి ఆపరేషన్లు అవసరం ఉన్నట్లు గుర్తించిన డాక్టర్ల బృందం వారిని ఆపరేషన్ నిమిత్తం హైదరాబాద్ పంపించడం జరిగింది. సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో చూపు మందగించి ఇబ్బందులు పడుతున్న తమకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు అందించడం ఆపరేషన్లు అవసరమైన వారిని పెద్దాసుపత్రి తీసుకువెల్లడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు అనుబంధ భజన మండల్ల సేవాదళ్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

ఈ సంధర్భంగా సత్యసాయి సేవాసమితి సభ్యులు మాట్లాడుతూ.. శంకర కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారు ఉచితంగా వైద్య సేవలు అందించడం అభినందనీయం అన్నారు. కంటి ఆపరేషన్లకు వెళ్ళిన వారందరిపై స్వామివారి ఆశీస్సులు ఉంటాయని వారి చూపు త్వరగా బాగవ్వాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

### శ్రీ వేణుగోపాల్ స్వామి పల్లకి మోసిన సునీత లక్ష్మారెడ్డి,ఆవుల రాజి రెడ్డి

**శివ్వంపేట ప్రజాజ్యోతి :** శ్రీ వేణుగోపాలస్వామి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామివారి పల్లకి సేవ లో పాల్గొని స్వామివారి పల్లకి నీ మోసిన సునీత లక్ష్మారెడ్డి,ఆవుల రాజిరెడ్డి,శివంపేట





మండలం దొంతి గ్రామంలో 11 రోజులుగా జరుగుతున్న ఉత్సవాలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన స్థానిక ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి,నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజీ రెడ్డి అనంతరం స్వామివారి పల్లకి మోస్తూ ప్రధాన వీధుల గుండా తిరిగారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,సుహాసిని రెడ్డి,మన్సూర్,చంద్ర గౌడ్,రమణ గౌడ్,కరుణాకర్ రెడ్డి, గ్రామ ప్రజలు స్వామివారి భక్తులు ఉన్నారు.

## గరుడ ప్రసాదానికి బారీ స్పందన..

**అందోల్, మే26 (ప్రజాజ్యోతి):**
అందోల్ లో జరుగుతున్న రంగనాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా రెండవ రోజైన ఆదివారం నిర్వహించిన సంతాన సాపల్యంగా పేరుగాంచిన గరుడ ప్రసాదానాకి భారీ





స్పందన వచ్చింది. వివిధ జిల్లాల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చిన దంపతులు ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా సంతానం కోసం పంపిణీ చేసే గరుడ ప్రసాదాన్ని పొందడానికి పోటీ పడ్డారు. పూజలో భాగంగా గరత్మంతుడికి పెట్టిన నైవేద్యాన్ని పూజారులు భక్తులకూ పంచిపెట్టారు. పూజల అనంతరం గరుడ ప్రసాదాన్ని సంతాన సాఫల్యంగా దంపతులకు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు గరుడ ప్రసాద విశిష్టతను వివరిస్తూ ఈ ప్రసాదానికి చాలా ప్రత్యేకత ఉన్నదని ఈ గరుడ ప్రసాదం సంతాన సాఫల్యంగా పేరుగాంచినదని ఈ ప్రసాదాన్ని తీసుకున్న దంపతులకు తప్పకుండా సంతానం కలుగుతుందని అన్నారు. అందుకే దంపతులు ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలివచ్చి ప్రసాదాన్ని అందుకున్నారని ఆలయ పండితులు తెలిపారు.

## శ్రీ తునికి నల్ల పోచమ్మ ఆలయనికి పోటెత్తిన భక్తులు

**కౌడపల్లి ప్రజా జ్యోతి మే 26 :** మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు ఉదయం ఆలయంలో ఆలయ పూజారి శివప్ప, రాజేష్ శర్మ లు అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం



కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివశక్తుల పూనకాలు నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో మోహన్ రెడ్డి ,ఆలయ కమిటీ డైరెక్టర్లు సకల సౌకర్యాలను కల్పించారు ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు

## సిద్ధి వినాయకుడికి మామిడిపండ్ల మహా నైవేద్యం

-పూజలో పాల్గొన్న కౌన్సిలర్ చిట్టిబాబు దంపతులు

అందోల్, మే26 (ప్రజాజ్యోతి):
రేజింతల్ లోని శ్రీ సిద్ధివినాయకుడి ఆలయంలో మామిడిపండ్లతో ఆదివారం స్వామి వారికి మహా నైవేద్యం సమర్పించారు. విశిష్ట మైన సంకష్ట హర చతుర్థి సందర్భంగా



ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున ఆ విఘ్నేశ్వరుడు ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామికి భక్తులు మామిడిపండ్ల మహా నైవేధ్యాన్ని సమర్పించారు. విశిష్ఠ సంకష్టహర చతుర్ధి సందర్భంగా కౌన్సిలర్ చిట్టిబాబు దంపతులు సిద్ధి వినాయకుడి ని దర్శించుకుని పూజలో పాల్గొన్నారు. విఘ్నాలు తొలగించి, కోరిన కోర్కెలు తీర్చే గణపయ్యను ఈ విశిష్ట సంకష్ట హర చతుర్థి సందర్భంగా దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, అంతా సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుడిని వేడుకున్నట్లు కౌన్సిలర్ చిట్టిబాబు తెలిపారు.

### శ్రీ నల్ల పోచమ్మ జాతరలో పాల్గొన నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజి రెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

శివ్వంపేట ప్రజాజ్యోతి: శివ్వంపేట మండలం తాళ్లపల్లి తండాలో జరుగుతున్న శ్రీ నల్ల పోచమ్మ జాతరలో పాల్గొని



ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,డిసిసి అధ్యక్షులు అంజనేయులు గౌడ్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కరుణాకర్ రెడ్డి,సుహాసిరెడ్డి, శివంపేట మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, వెంకట్రాంరెడ్డి, గంగాధర్,ఎస్టీ సెల్ అధ్యక్షులు తిరుపతి రాథోడ్, నాగేష్,ఆంజనేయులు, రాజేందర్, ఉన్నారు